పూలే అడుగుజాడల్లో నడువాలి

మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులర్పించిన పలువురు నేతలు

కొత్తూరులో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొత్తూరు బీఆర్ఎస్ నాయకులు

కొత్తూరు, నవంబర్ 28: యువత జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడువాలని బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని పూలే విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, కౌన్సిలర్లు నర్సింహ గౌడ్, సోమ్లానాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌గౌడ్, యాదగిరి, శివాచారి, రవినాయక్, విష్ణుమూర్తి, శ్రీనూముదిరాజ్, బాల్‌రాజు, కృష్ణ, నరేశ్, ప్రవీణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీను, నాయకులు శ్రీధర్‌వర్మ, యాదయ్య, అశోక్, మల్లేశ్, వేణుగోపాల్, గిరిబాబు, వెంకటేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

మంచాల : మండల పరిధిలోని జాపాల గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న పూలే విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్‌గౌడ్, దశరథ, పరమేశ్, బీఆర్ఎస్ నాయకులు పద్మారెడ్డి, చంద్రకాంత్, సతీశ్, జంగయ్య, సీపీఎం నాయకుడు పాపిరెడ్డి, సీపీఐ నాయకులు శ్రీశైలం యాదవ్, బాల్‌రాజ్, సాయిలు, అంజయ్య పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

ఇబ్రహీంపట్నంరూరల్ : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం పాటుపడిన మహోన్నత మేధావి మహాత్మాజ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ నాయకుడు మహేశ్ అన్నారు. గురువారం పూలే వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల హక్కులు, మహిళలకు చదువుకునే అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మాజ్యోతిరావుపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, జంగయ్య, మహేశ్, చందు, కుమార్ తదితరులున్నారు.

పూలే ఆశయసాధనకు కృషి చేయాలి

షాబాద్ : మహాత్మాజ్యోతిరావుపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో పూలే వర్ధంతి సందర్భంగా కుల సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో షాబాద్ మాజీ సర్పంచులు కల్వకోల్ వెంకట్‌యాదవ్, రవీందర్, కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగం, మాసయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, రజకసంఘం అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

మంచాల : జాపాలలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

ఇబ్రహీంపట్నంలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మహేశ్ తదితరులు

షాబాద్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుల సంఘాల నాయకులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళా సమాఖ్య సిబ్బంది, మహిళలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ, డీఆర్‌డీవో శ్రీలత

నందిగామ, నవంబర్ 28: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బ్యాంకుల ద్వారా మహిళలు రుణాలు పొంది ఏర్పాటు చేసిన చిన్న తరహా వ్యాపారాలను గురువారం జిల్లా డీఆర్‌డీవో, డీఆర్‌డీఏ శ్రీలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో అధికారి సూర్యారావు, ఏపీఎం యాదగిరి, సీసీ అరుణ, అనురాధ, యాదయ్య పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మంచాల, నవంబర్ 28: మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మంచాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఎంఈవో కార్యాయలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు 10నెలల బిల్లులు, 5నెలల వేతనాలు, 5నెలల గుడ్లకు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలను చెల్లించలేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు స్వాతి, లక్ష్మమ్మ, రాజమ్మ, భారతమ్మ, పెంటమ్మ, సుగుణమ్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మాలలు ఐక్యంగా ఉండాలి

మేడిపల్లి గ్రామంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

మొయినాబాద్, నవంబర్28: మాలల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి మాలలు ఐక్యంగా ఉండాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం మండల పరిధిలోని మేడిపల్లి, కనకమామిడి, చిన్నమంగళారం, అప్పోజిగూడ, చిలుకూరు, మోత్కుపల్లి, సురంగల్ గ్రామాల్లో మాల సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు స్వామి, రాజు, యాదగిరి, శ్రీనివాస్, భాస్కర్, బేగరి రాజు, యాదయ్య, పాండు, శ్రీను, ప్రవీణ్, శ్రీహరి, వెంకటేశ్, బేగరి శంకర్, పవన్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంక్షేమ భవనం ప్రారంభం

చేవెళ్ల రూరల్, నవంబర్ 28 : శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం భవనాన్ని గురువారం ముదిరాజ్ సంఘం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు నీలం మధుముదిరాజ్, సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు, శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు మైసయ్య, బాబయ్య, సంతోశ్, నారాయణ, శ్రీకాంత్, నరేశ్, జంగయ్య, రాములు, వెంకటేశ్, లింగం, శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడా హక్కుల పోరాట సమితి

తాలుకా అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్

లక్ష్మణ్ నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్

కొత్తూరు, నవంబర్ 28: లంబాడా హక్కుల పోరాట సమితి షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడిగా కొత్తూరు మండలానికి చెందిన లక్ష్మణ్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్ లక్ష్మణ్‌నాయక్‌కు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.

రైతులకు దిక్సూచిగా రైతువేదికలు

కందుకూరు, నవంబర్ , 28 : ఎంతో ముందు చూపుతో మాజీ సీఎం కేసీఆర్ నాడు నిర్మించిన రైతు వేదికలు నేడు రైతులకు దిక్సూచిగా మారాయి. సాగులో సమస్యలు వస్తే రైతులు వ్యవసాయ అధికారులను కలువాలంటే ఒకప్పుడు మండల కేంద్రానికో, జిల్లా కేంద్రానికో పోవాల్సి వచ్చేది. దీంతో సమయాభావం,ఆర్థిక భారం రైతులపై పడేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గతంలో గ్రామ పంచాయతీ, రచ్చబండల వద్ద సభలు సమావేశాలు నిర్వహిచే వారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. ప్రతి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఉంటూ రైతుల అధునాతన వ్యవసాయ విధానాలు, సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు.

రైతువేదికలో సలహాలు ఇస్తున్న అధికారులు(ఫైల్)

బుగ్గజాతరలో భక్తుల సందడి

భక్తులతో కిటకిటలాడుతున్న బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రం

మంచాల, నవంబర్ 28: బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర గురువారం 14వ రోజు కొనసాగింది. బుగ్గక్షేత్రంలోని గుండంలో పుణ్య స్నానాలను ఆచరించి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారి సన్నిధానంలో కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కొండాపూర్, నవంబర్28 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్ అన్నారు. గురువారం ఆయన కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బీ బ్లాక్ లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నా రు. పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. కార్పొరేటర్ వెంట కాలనీవాసులు ఉన్నారు.

ఆర్టీసీ డిపోలో కార్తిక వనభోజనాలు

ఉద్యోగులకు ఆటలపోటీలు నిర్వహిస్తున్న డీఎం ఉష

షాద్‌నగర్‌టౌన్, నవంబర్28: షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో గురువారం కార్తిక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు డీఎం ఉష తెలిపారు. ఈ సందర్భంగా ఆటలపోటీలను నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, ఎంఎఫ్ నాగులు, డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హోమియోపతి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

హోమియోపతిక్ వైద్యశాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 28 : ఉచిత హోమియోపతి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ హోమియోపతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఉచిత హోమియోపతిక్ దవాఖానను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రసాగర్, కళాశాల యాజమాన్యం వీకే చారి పాల్గొన్నారు.

కస్తూర్బా టీచర్లకు కనీస వేతనం చెల్లించాలి

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కందుకూరు, నవంబర్ 28 : ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలను చెల్లించాలని రంగారెడ్డి జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కస్తూర్బా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములుతో కలిసి ఆమె మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా కస్తూర్బా, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేయిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కసూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవి పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన కల్పించాలి

హయత్‌నగర్, నవంబర్ 28 : ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైందని, రియల్ ఎస్టేట్‌పై ఆధారపడ్డ వారు జీవనోపాధి కోల్పోయారన్నారు. హైడ్రా చర్యతో అటు ప్రజలు, ఇటు రియల్ వ్యాపారులు అయోమయంలో పడ్డారని తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ప్రత్యామ్నాయం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జానయ్య, జనరల్ సెక్రటరీ యోగీశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ శోభన్, సహాయ కార్యదర్శి మాదగోని సతీశ్ గౌడ్ పాల్గొన్నారు.

30న అంకితభావ దినోత్సవం

మాదాపూర్, నవంబర్ 28: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో ఈ నెల 30న అంకిత భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు సారథ్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చాగంటి కోటేశ్వరరావు విచ్చేసి అన్నమయ్య సంకీర్తనలకు వ్యాఖ్యానం చేయనున్నారు. ఆత్మీయ అతిథిగా ప్రముఖ సినీ దర్శకులు రాజ్ నిడిమోరు, మంజు భార్గవి విచ్చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు, శోభరాజు శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

2.76 లక్షల నివాసాల్లో సర్వే పూర్తి

మియాపూర్, నవంబర్ 28 : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సమగ్ర సర్వే కొనసాగుతున్నది. జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 3,39,779 నివాసాలకుగాను , 2,76,660 నివాసాల్లో సర్వే పూర్తయింది. ఇప్పటి వరకు జోన్ వ్యాప్తంగా 82 శాతం వరకు సర్వే పూర్తి కాగా గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులు క్షేత్రసాయి సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను చేపడుతున్నారు.

తీగ చెట్లను తొలగించడంతో నేడు ఇలా..

'నమస్తే'కు స్పందన

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 28: మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ స్తంభాలను తీగ చెట్లు కమ్మేసిన తీరుపై 'అల్లుకున్న నిర్లక్ష్యం.. అంటుకుంటే ప్రమాదం' శీర్షికతో గురువారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. పలుచోట్ల స్తంభాలను చుట్టేసిన తీగ మొక్కలను తొలగించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

తట్టిఅన్నారం- మర్రిపల్లి మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను చుట్టేసిన తీగ చెట్లు .. నిన్న ఇలా..

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ జయశ్రీ

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 28: మున్సిపాలిటీ పరిధి పెద్దఅంబర్‌పేటలోని 8వ వార్డు హైమవతికాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ రాజు గురువారం ప్రారంభించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని ఆమె సూచించారు. అన్ని కాలనీల్లో ప్రగతి పనులు చేపడుతున్నట్టు చెప్పారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం

కందుకూరు, నవంబర్ 28 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం సూచించారు. వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగం (రీ సైక్లింగ్) చేపట్టి విద్యార్థులు తీసుకువచ్చిన పాత పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ప్లాస్టిక్ కవర్లు మొదలగు వ్యర్థాలను తూకం చేసి వాటికి వెలకట్టి విద్యార్థులకు కావాల్సిన పెన్నులు, నోట్ పుస్తకాలు, కంపాస్స్ బాక్స్, షార్ప్‌నర్లను అందజేశారు. ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చిన అర్చన, సుశాంత్‌లకు గోల్డ్ మెడల్‌ను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరీ, శాంత కుమారి, కౌసల్య, శ్రీవాణి, అబ్దుల్లా, బషీర్, సర్వర్, హుసునొద్దీన్, శ్రీశైలం పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

ఆమనగల్లు, నవంబర్ 28: తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను యాది చేసుకుంటూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం శంషాబాద్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే దీక్షా దివస్‌కు ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు కోరారు.

పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలి

చేవెళ్లటౌన్ : దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చేవెళ్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఉదయం 9గంటలకు బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు తరలిరావాలని కోరారు.

ఆలయ పునర్నిర్మాణానికి పూజలు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 28: పెద్దఅంబర్‌పేట గ్రామంలోని పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.